రిపోర్టర్లు కావలెను

కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

Cell: 9866584957



వాయిస్

# కందనవోలు

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక





ANDHRA RRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM,SATHYASAI,YSR KADAPA,ANNAMAYYA CHITTOOR,"TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT Eluru,"VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, బుధవారం 17-12-2025 సంపుటి : 07 సంచిక : 165 పేజీలు : 8 వెల : రూ 4-00


## ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

**వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట**

**ప్రజల జీవన ప్రమాణ్యాలు పెంచే యత్నం**

**సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు**

**వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్**



అమరావతి,డిసెంబర్16 వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ÷నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్థ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్ధ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎన్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహూజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులపై సీఎం ప్రశంసలు



అమరావతి, డిసెంబర్ 16: ఏపీలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత ప్రశంసల వర్షం కురిపించారు. పాడేరుకు చెందిన గిరిజన యువకుడు బాబురావును సీఎం చంద్రబాబు అభినందించారు. అతడు మరింత ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. అఖిల భారత సర్వీసు సాధించి జిల్లాకు ఎస్పీ కావాలన్నారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. తన ఊరికి రహదారి వేయాలని సీఎం చంద్రబాబును కోరారు. ఆ బాధ్యత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.బలబద్రపురం గ్రామానికి చెందిన మణికంఠ సైతం ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. మణికంఠ బీఎస్సీ కెమిస్ట్రీ చదవి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని సీఎం చంద్రబాబు వివరించారు.చిన్నతనం నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని గుంటూరు అర్బన్ ప్రాంతానికి చెందిన కాశింశెట్టి అఖిల్ గోపీచంద్‌కు ఉండేదన్నారు. బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన అఖిల్.. ఆ దిశగా కష్టపడి చదవి ఈ ఉద్యోగం సాధించారని చెప్పారు. మీ ముఖాల్లో ఆనందం చూడాలని తాము కూటమిగా ఏర్పడి కష్టపడి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై నియామక పత్రం పొందిన మహిళా కానిస్టేబుల్ కొమ్ము శిరీష్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మారుమూల గ్రామం నుండి తాను వచ్చానన్నారు. తన తండ్రిని ఆడపిల్లలను చదివించ వద్దంటూ అందరూ చెప్పేవారన్నారు. తనకు ఆడబిడ్డలు అయినా.. మగబిడ్డలయినా ఒకరే వారికి తన తండ్రి చెప్పేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.తన సోదరి బిహార్ రాజధాని పాట్నాలోని ఎన్ఐటీలో సివిల్ ఇంజినీరింగ్ చదువుతోందని ఈ సందర్భంగా కొమ్ము శిరీష వెల్లడించారు. తనను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివించారని ఈ సందర్భంగా శిరీష తెలిపింది. శిరీష వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు స్పందించారు. మాములు కుటుంబంలో జన్మించిన వారిని అసాధారణ పట్టుదలతో ఆ తల్లిదండ్రులు చదివించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

**ఆధునీకరణ దిశగా సాగాలి...ఎఐ**

**వినియోగం చేపట్టండి**

**ఎపి హైకోర్టు కీలక సూచనలు**

అమరావతి,డిసెంబర్16 : టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

## ఆరోగ్య వ్యవస్థలో మార్పులకు యత్నం

**నిపుణుల ఆలోచనలకు అనుగుణంగా మార్పులు**

**మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**



అమరావతి,డిసెంబర్16 రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొదటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థని పటిష్టత చేసే యోచనలో ముందుకి వెళ్తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై మంత్రి స్పందించారు. కోటి సంతకాల రాద్ధాంతం మొదలైందని.. ఇది కోడి గీతల కార్యక్రమం అంటూ ఎద్దేవా చేశారు. సుపరిపాలన యాత్రలో ఎవరు కూడా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనలేదని తెలియజేశారు. లక్షల మందిలో కనీసం ఒక్కరు కూడా సంతకం చేసిన దాఖలు లేవన్నారు. గ్రామ, పట్టణ, కళాశాలలో కానీ పేదలలో ఎలాంటి చర్చ లేదన్నారు. కార్యకర్తలకు సంతకాలు పెట్టి చేతులు వాసిపోతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. కాగా.. ఈరోజు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

## చిన్నారిపై హత్యాచారం కేసు..

**రాష్ట్రపతి క్షమాభిక్ష తిరస్కరణ**



న్యూఢిల్లీ: ఒండేళ్ల బాలికను అపహరించి, ఆపై హత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితుడి క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి దౌపది ముర్ము తిరిస్కరించారు ఆమె దేశాధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరస్కరణకు గురైన వాటిలో ఇది మూడో క్షమాభిక్ష పిటిషన్‌గా నిలిచిందిమహారాష్ట్ర జల్నా నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో.. 2012లో అశోక్ ఘుమారేఅనే వ్యక్తి రెండేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని ప్రలోభపెట్టి కిడ్నాప్ చేశాడు. తర్వాత ఆమెపై అత్యాచారానికి పాల్పడి, చివరకు ఆ పసికందును హతమార్చాడు. ఈ కేసుపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు.. నిందితుడైన అశోక్‌కు మరణ శిక్ష విధిస్తూ 2015 సెప్టెంబర్ 15 తీర్పునిచ్చింది. దీనిని 2016 జనవరిలో బాంబే హైకోర్టు సమర్థించింది. ఆ తర్వాత.. సుప్రీం న్యాయస్థానంలో ఈ కేసు విచారణకు రాగా 2019 అక్టోబర్ 03న అతడిపై మరణ శిక్షను ధృవీకరిస్తూ.. నిందితుడు తన లైంగిక వాంఛ తీర్చుకోవడం కోసం సామాజిక, చట్టపరమైన నిబంధలను ఉల్లంఘించాడని పేర్కొందిఈ విషయమై అశోక్ ఘుమారే.. క్షమాభిక్ష కోరుతూ రాష్ట్రపతికి పిటిషన్ వేసినట్టు రాష్ట్రపతి భవన్‌వెల్లడించింది. అయితే ఆ పిటిషన్‌ను దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము తిరస్కరించారని అధికారులు తెలిపారు. దీంతో నిందితునికి మరణశిక్ష ఖాయమైనట్లైంది.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

**మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభం**

**ఏవియేషన్ అభివృద్ధి ఘనత ప్రధాని మోడీదే**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**



విశాఖపట్నంఅమరావతి,డిసెంబర్16 విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్– మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు.

## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి న చ్చదు

**నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ**

**ఉద్యోగాలు ఇవ్వకుండా..ఉపాధి కూడా ఎత్తేస్తారా**

**కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్**

**పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి**



న్యూఢిల్లీ,డిసెంబర్ 16 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించవే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు.

# టిడిఆర్‌ల జారీ వేగవంతం

## పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి

## నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్






కందనవోలు కర్నూలునగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉస్మానియా కళాశాల, వడ్డేగేరి ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు సంబంధించిన కొలతలను కమిషనర్ పరిశీలించారు. నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారుల విస్తరణ పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ఇందుకు టిడిఆర్ బాండ్ల మంజూరులో పారదర్శకత, వేగం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రహదారి విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు నగరవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఆస్తి యజమానులకు టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా అన్ని నిబంధనలను పాటిస్తూ పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు నగర అభివృద్ధికి కీలకమని, ఇతర శాఖలతో సమన్వయంతో పని చేసి టిడిఆర్ బాండ్ల జారీని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు వేమన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు?

## హెల్ప్ డెస్క్‌లతో పారదర్శకత పెంపు

## జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్



కందనవోలు పుట్టపర్తిజిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంచాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయాల పనితీరు, సేవల అమలుపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సబ్ రిజిస్టార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కలిగించేలా ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్ప్‌డెస్క్ ద్వారా కార్యాలయంలో అందించే అన్ని సేవలపై సమాచారం ఇచ్చి, ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయ సిబ్బంది లేదా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించే విధంగా అవగాహన పెంచాలని అన్నారు.ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా అమలు చేసి, ప్రజా సంతృప్తిని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉ ందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించి, అవసరమైన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి, సబ్ రిజిస్టార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్రను ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ మసాలా శీను

తుగ్గలి కందనవోలు న్యూస్: ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన తుగ్గలి నాగేంద్రను రామకొండ మాజీ సర్పంచ్ మసాలా శీను మంగళవారం రోజున తుగ్గలి లోని నాగేంద్ర నివాసం నందు మర్యాదపూర్వకంగా కలసి శాలువాను కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న రోజులలో మరిన్ని గొప్ప గొప్ప పదవులను పొందాలని మాజీ సర్పంచ్ మసాలా శీను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాముడు,ఐటిడిపి సోషల్ మీడియా పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు,మోహన్ తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు.



# క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించండి

## జొహరపురంలో పర్యటించిన కమిషనర్ పి.విశ్వనాథ్

## ఇద్దరు సానిటేషన్ కార్యదర్శులపై చర్యల ఆదేశం

## పారిశుద్ధ్య, ట్యాబ్ ఇంస్పెక్టర్ల పనితీరుపై అసహనం

## ఖాళీ స్థలాలకు నోటీసులు జారీ చేయండి





కందనవోలు కర్నూలునగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు కార్యాలయాల్లో కూర్చుని కాదు, క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే స్పష్టంగా అర్థమవుతాయని తెలిపారు. మంగళవారం జొహరపురం ప్రాంతంలో ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో చెత్త సకాలంలో తొలగించకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడంతో ఇద్దరు సానిటేషన్ కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ ఇంస్పెక్టర్ పనితీరుపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. పూడికతీత పనులు ఎందుకు చేపట్టలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే ఒకచోట తాగునీటి పైప్‌లైన్ నుండి డ్రైనేజీ కాలువలోకి కొళాయి ఉండగా, మరోచోట లీకేజీ ఉన్నట్లు గుర్తించి ట్యాబ్ ఇంస్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను గుర్తించినప్పుడు నోటీసులు జారీ చేయడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.అదేవిధంగా మునగాలపాడు సమ్మర్ స్టోరీస్ ట్యాంకు వద్ద 130 ఎకరాల భూమిని పరిశీలించారు. స్థల సర్వే, అభివృద్ధి, ఆహ్లాదకరమైన, వినోద వాతావరణ వనతుల కల్పనకు ప్రతిపాదనలపై చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, తాగునీటి నాణ్యత అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నేడు బొందిమడుగుల గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

## దాదాపు 59 లక్షలపైగా నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే. గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప.



తుగ్గలి కందనవోలు న్యూస్: తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో ముగిసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు బుధవారం రోజున ఉదయం 10 గంటలకు విచ్చేయుచున్నట్లు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప,సర్పంచ్ గౌరవ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 9 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును మరియు 49.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన బొందిమడుగుల బ్రిడ్జిను బుధవారం రోజున ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని గల టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# బలిజ కులస్తులు ఐక్యమత్యంతో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుండాలి





కల్లూరు ,కందనవోలు:-బలిజ కులస్తులు అందరూ ఐక్యమత్యంతో ఉండాలనిఅప్పుడే ఆర్థికంగాసామాజికంగారాజకీయంగా ముందుకు పోవచ్చునని అన్నారు .శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం నిర్వాహకులు అన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మంగళవారం. పులిచెర్ల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయల. బలిజ సంఘం తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్వాకులు మాట్లాడుతూ కలిసి ఉంటే కలదు సుఖము. అనే నానుడి ని పాటించాలని.. సంఘ అభివృద్ధికి సమైక్యంగా కృషి చేద్దామని అన్నారు. అంతకుమునుపు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు .అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాయల్ పీపుల్ ఫెడరేషన్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్, పులిచెర్ల మండలం బలిజ సంఘం అధ్యక్షులు హరి రాయల్, ఉపాధ్యక్షులు విజయకుమార్, ఎంపీటీసీ పోకల చంద్ర, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డప్ప, దామోదర్, మస్తానయ్య, రమణ.,దేవేంద్ర., పోకల గంగయ్య,. లోకేష్,. ఆనంద, లక్ష్మీపతి, గిరీష్ రాయల్, రెడ్డి రూపేష్, రామకృష్ణ, ధనుంజయ, ప్రభాకర, నాగరాజ, శ్రీనివాసులు, మురళి, జయచంద్ర, మురహరి తదితర బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కందనవోలు అనంతపురం- డిసెంబర్ 21వ తేదీ ఆదివారం నాడు జరుగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖతో పాటు అన్ని అనుబంధ శాఖలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందుకు అనుగుణంగా అన్ని వైద్య ఆరోగ్యశాఖ అనుబంధ శాఖలను సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమముపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం అందుకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో విడుదల చేశారు. - ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వయస్సులోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం భారతదేశము పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉన్నందువల్ల తిరిగి మన దేశంలో పోలియో కేసులు మనదేశంలో రావచ్చని ముందు జాగ్రత్తగా పోలియో చుక్కలు ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ తగిన మోతాదులో ప్రతిసారి పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. డేవిడ్ సెల్వరాజ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.శేషభూషణ్ రెడ్డి, జిల్లా లెప్రసీ, టీబి, ఎయిడ్స్ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డా.శ్రీనివాస్ రెడ్డి, డా.విష్ణుమూర్తి, మొదలగు వారు పాల్గొన్నారు.

# రామకొండ గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం



తుగ్గలి కందనవోలు న్యూస్: తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఆధ్వర్యంలో పొలం పిలు స్తుంది కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య,డిస్టిక్ సెరికల్చర్ ఆఫీసర్ ఆంజనేయులు,ఏఎస్ఓ విజయ్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్ శివతేజ లు పాల్గొని పొలం పిలుస్తోంది కార్యక్రమం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ కందులను గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్మదలచిన రైతులకు త్వరలోనే కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చేస్తామని, అలాగే రైతులు ఎవరికైనా ఎరువులు కావాల్సినట్లయితే మన రైతు సేవ కేంద్రాల్లో లభ్యం అవుతున్నాయని మరియు రైతులందరూ కూడా క్రాప్ డైవర్సిఫికేషన్ వైపు మొగ్గ చూపాలని, అలాగే సెరికల్చర్ ను కూడా అభివృద్ధి అయ్యేలా రైతులు చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మసాలా శీను,ఏఈవోలు సరస్వతి, లక్ష్మీనారాయణ,అగ్రికల్చర్ అసిస్టెంట్స్ జాకీర్,సెరికల్చర్ అసిస్టెంట్స్, గ్రామ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలపై సమీక్ష



కందనవోలు అనంతపురం నగరంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన మాతా శిశు మరణాలపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాలపైన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ హైరిస్క్ కేసులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. గర్భిణీ సేవలు, ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. హైరిస్క్ కేసులకు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డా.డేవిడ్ సెల్వ రాజ్, డిసిహెచ్ఎస్, డా.శశిభూషణ్ రెడ్డి డిఐఓ, డా.శ్రీనివాస్ రెడ్డి డీపీఎమ్ఓ, డా.విష్ణుమూర్తి, డా.శ్రీధర్ (పీడియాట్రిషన్), డా. రేణుక(గైనకాలజిస్ట్) పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు..

## మహిళల భద్రతకు భరోసా 'శక్తి' యాప్..

కందనవోలు శ్రీ సత్య సాయిజిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు. శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు ,బాలికల భద్రతే ముఖ్యమని ప్రతి ఒక్కరు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు ,పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినిలు, మహిళలకు, అవగాహన కల్పించారు.'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉ పయోగపడుతుందనిశక్తి' యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి తెలియజేశారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో ,సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు

## హెల్మెట్ రక్షణ కవచం..జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించిన





కందనవోలు వై.ఎస్.ఆర్ కడప పోలీస్ అధికారులు, సిబ్బంది×జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే రక్షణ కవచం హెల్మెట్ అని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించి ప్రాణాలు రక్షించుకోవాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే మరణిస్తున్నారని, హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.యువత అత్యుత్సాహంతో అతి వేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు.మద్యం సేవించి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టవిరుద్ధం అన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ముందుండే సర్పంచ్ మోహన్ రాజ్..



కందనవోలు న్యూస్ డిసెంబర్ 16:ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ప్రజల కోరిక మేరకు 1వ వార్డు కాలనీలో త్రాగునీటి వాల్వ్‌ను సర్పంచ్ మోహన్ రాజ్ ప్రారంభించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, ఎవ్వరు కూడా నీటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఇంటింటికి పైప్ లైన్ వేసి త్రాగునీరు అందేలా గ్రామ నాయకుల సహకారంతో చర్యలు తీసుకున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ మోహన్ రాజ్ ఎల్లప్పుడూ ముందుంటారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆలూరు సొసైటీ చైర్మన్ బేవిని ఈరన్న, మండల కన్వీనర్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ వెంకన్న, పంచాయతీ సూపర్వైజర్ కురువ రామాంజనేయులు, సోమశేఖర్, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## జిల్లాలో చెరువులు?వాగుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ సర్వే పూర్తి చేసి ఆక్రమణలు తొలగించాలి జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్×**



కందనవోలు పుట్టపర్తి, జిల్లాలోని అన్ని చెరువులు, వంకలు, వాగుల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) మరియు బఫర్ జోన్‌లను సమగ్రంగా సర్వే చేసి గుర్తించాలని, అక్రమ ఆక్రమణలపై నోటీసులు జారీ చేసి వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో , ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో వర్చువల్ గా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో జలవనరుల పరిరక్షణే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చెరువులు, వాగులపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వరదలు, నీటి కొరతకు కారణమవుతాయని పేర్కొంటూ, చట్టపరమైన విధానాల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్‌ల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఆక్రమణదారులకు ముందుగా నోటీసులు సర్వ్ చేసి, సంబంధిత శాఖల సహకారంతో తొలగింపులు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, శాఖ ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, ఇతర మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు

## చౌడేపల్లి లో లేబర్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ





పుంగనూరు ,కందనవోలు:- మండల కేంద్రమైన చౌడేపల్లి లో మంగళవారం పుంగనూరు లేబర్ ఇన్స్పెక్టర్ మరికొందరు అధికారులతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు పట్టణంలోని ఫ్యాన్సీ స్టోర్లు స్కూటర్ మెకానిక్ దుకాణాలు టి దుకాణాలు జువెలరీ షాపులు వంటివి తనిఖీ చేశారు ఒక ఫ్యాన్సీ స్టోర్ లో సక్రమంగా లైసెన్సు చెల్లించలేదంటూ నోటీసులు జారీ చేస్తామని లేబర్ ఇన్స్పెక్టర్ మధుబాబు తెలిపారు అదే విధంగా అదే దుకాణంలో పనిచేసే మహిళలకు తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని వారికి సైతం నోటీసులు ఇస్తున్నట్లు ఆయన వివరించారు అదేవిధంగా బాల కార్మికులను ఎవరు పనిలోకి ఉంచుకోరాదని ఈ సందర్భంగా తెలియజేశారు ఎవరైనా అలా చేస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు అనంతరం పలు దుకాణాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రాధ పోలీసు ఏఎస్డబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమిష్టి కృషి

**ప్రభుత్వ డెంటల్ కాలేజ్, రిమ్స్-కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన**





×కందనవోలు కడప డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం డెంటల్ కాలేజ్, రిమ్స్-కడపలో "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా దంత వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి గొప్ప డాక్టర్లు అయి సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు.దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.జోష్న మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం అయూబ్ ఖాన్ మాట్లాడుతూ "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు.పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది.ఈకార్యక్రమంలో దాదాస్ అడిక్షన్ సెంటర్ టీమ్ రామ్మోహన్, రంగస్వామి, దంత వైద్యులు, సిబ్బంది మరియు దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



కల్లూరు, కందనవోలు:-ఈనెల 21వ తేదీ ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి విజయవంతం చేద్దామని పులిచెర్ల మండల స్థాయి అధికారులు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లంకివారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ యల్లయ్య మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ద్వార పోలియో రహిత సమాజం ఏర్పడి చిన్నారులు అంగవైకల్యం బారిన పడకుండా కాపాడపడతారన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనే ఉద్దేశంతో వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. మండలంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 3885 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యసాధనకై మొత్తం నాలుగు రూట్లలో 24 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు, అంతేకాకుండా మూడు మొబైల్ టీమ్స్ ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమం పట్ల గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ముఖ్యంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులందరికీ విషయం తెలియపరచి, ఆదివారం వారు పోలియో కేంద్రాలకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం పోలియో చుక్కలు పొందలేని పిల్లలకు సోమ మరియు మంగళవారాలలో సిబ్బంది ఇంటింటి సందర్శనలో భాగంగా చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఏ ఒక్క బిడ్డ కూడా తప్పి పోకుండా అందరికీ పోలియో చుక్కలు వేసి 100% లక్ష్యాన్ని సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ జయసింహ, పులిచెర్ల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కల్లూరు వైద్యాధికారి డాక్టర్ ప్రవీన్, మండల విద్యాశాఖాధికారులు సిద్దరామయ్య, తాతయ్య, ఆరోగ్య విస్తరణాధికారులు చంద్రయ్య, కృష్ణయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి , హెల్త్ సూపర్ వైజర్ పురుషోత్తం పాల్గొన్నారు.

## అఖిల భారతీయ క్షత్రియ మహాసభ-1897 కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా శ్రీనాథరావు నియామకం



కందనవోలు న్యూస్. కర్నూలుఅఖిల భారతీయ క్షత్రియ మహాసభ-1897 కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా శ్రీనాథరావు నియమితులయ్యారు. శ్రీనాథరావు కర్నూలు జిల్లా తో పాటు అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సూరపరాజు చంద్రశేఖర్ రాజు ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదించారు.క్షత్రియ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీనాథరావు తెలిపారు. క్షత్రియుల ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కారం కోసం పాటుపడతానన్నారు.

## ఆదోని జిల్లాకోసం పోరాటం ఆగదు.. ఆలూరులో 5వ రోజుకు రిలే దీక్షలు..



కందనవోలు న్యూస్ డిసెంబర్ 16:ఆదోని జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్‌తో ఆలూరు బస్టాండ్‌లో హత్తిబెలగల్ సర్పంచ్ మౌలా మరియు గ్రామస్థులు, విద్యార్థులు చేపట్టిన రిలే దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆదోని జేఏసీ కన్వీనర్ రఘు రామయ్య మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితే ఆలూరు ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఆదోని జిల్లాపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీక్షలకు గ్రామస్థులు, జేఏసీ నాయకులు మద్దతు తెలిపారు..

## ఓర్వకల్లు పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కందనవోలు కర్నూలు ఓర్వకల్లు పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు కర్నూల్ డీఎస్పీ జె . బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, డి సి ఆర్ బి సి ఐ గుణశేఖర్ బాబు, ఓర్వకల్లు ఎస్సై సునీల్ ఉన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామికి అభిషేక పూజలు




కల్లూరు, కందనవోలు:-పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం ఆలయంలో మంగళవారం అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా ఆలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుగా కల్లూరు వాస్తవ్యులు చిన్న రెడ్డప్ప కుటుంబ సభ్యులు అభిషేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## చిన్న హోతూరులో గడ్డివాము దగ్ధం లక్షకు పైగా నష్టం..



కందనవోలు న్యూస్ డిసెంబర్ 16:ఆస్పరి మండలం చిన్న హోతూరు గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాముకు నిప్పు అంటుకొని భారీ నష్టం జరిగింది. గ్రామానికి చెందిన కుమార్ తన పశుగ్రాసాన్ని వాము దొడ్డిలో నిల్వ ఉంచగా అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుని మొత్తం పశు గ్రాసం కాలిపోయింది. అదే సమయంలో సమీపంలో ఉన్న మరో ఇద్దరి గడ్డివాములు కూడా మంటల్లో చిక్కుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో దాదాపు లక్ష రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. సమయానికి అగ్నిమాపక సిబ్బంది రావడంతో భారీ నష్టం తప్పిందని గ్రామ ప్రజలు తెలిపారు ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులను ఆదుకొని తగిన పరిహారం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ

కందనవోలు శ్రీశైలంలోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.



ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

కందనవోలు శ్రీశైలంలోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది.



ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.

ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఢీకొని వ్యక్తి మృతి

కందనవోలు కర్నూలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో హోండా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఏపీ39 క్యూఆర్2638 నంబర్ ఉన్న బైక్ వెళ్తున్న వ్యక్తిని, ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన ఏపీ39 డబ్ల్యూ ఏ 5220 వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన చిన్న (మదన్ కుమార్)గా స్థానికులు మృతుడిని గా గుర్తించారు.రాజ్ విహార్ సెంటర్ నుంచి సీ క్యాంపు వైపు వెళ్తుండగా ఈ రెండు నిమిషాలలో ఇల్లు చేరుతామన్న అనుకొని లోపే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం అనంతరం బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు. సమాచారం అందడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.మృతుడు మదన్ కుమార్‌కు ఇద్దరు సంతానం ఉన్నట్లు బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.



# రాయదుర్గం యు.పి.ఎస్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పి. జగదీష్ వార్షిక తనిఖీ చేశారు.





కందనవోలు అనంతపురం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల పురోగతి, బీట్ వ్యవస్థ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచనలు చేశారు.× ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.× అలాగే ...దాత పాటిల్ అజయ్ కుమార్ సహకారంతో పోలీసు సిబ్బందికి 60 హెల్మెట్లు అందజేశారు. రోడ్డు భద్రత విషయంలో పోలీసులు ముందుండి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు.× ఇదే సందర్భంలో రాయదుర్గం మర్చెంట్స్ అసోసియేషన్ వారు శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడేలా 15 సోలార్ సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ప్రజా సహకారంతో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.× రాయదుర్గం అర్బన్ మరియు రూరల్ పరిధిలో పని చేస్తున్న గ్రామ మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆపద వేళల్లో బాగా ఉపయోగపడే శక్తి యాప్ పై అవగాహన చేయాలన్నారు. సైబర్ మోసాలు– తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, డయల్ 100/112 సేవలు, బాల్య వివాహాలు– నష్టాలు, తదితర అంశాలలో ప్రజల్ని చైతన్యం చేయాలన్నారు× ఈకార్యక్రమాలలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ , సి.ఐ లు జయనాయక్, వెంకటరమణ, ఎస్సై గురునాథరెడ్డి, నాగమధు, శ్రీరాం ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# సంబేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



రాయచోటి, కందనవోలు డిసెంబర్ 16: అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మంగళవారం రాయచోటి రూరల్ సర్కిల్ పరిధిలోని సంబేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన అనంతరం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి మరియు గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడటానికి పలు ఆదేశాలు జారీ చేశారు.గ్రామాల్లో గస్తీ ముఖ్యం:పోలీస్ అధికారులు ప్రతి రోజు గ్రామాల సందర్శనను విధిగా పాటించాలి. రాత్రి బీట్‌లో మండలం అంతా కవర్ అయ్యేలా పర్యవేక్షణ ఉండాలి.సామాజిక నేరాలపై కఠిన చర్యలు: ఓపెన్ డ్రింకింగ్, పేకాట, కోడిపందాలు, మైనర్ డ్రైవింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు తక్షణ సేవ:×



ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేయాలి.పరిశుభ్రత, సాంకేతికత: పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. శక్తి యాప్‌ను ప్రోత్సహించాలి మరియు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల అమరికపై ప్రజలకు అవగాహన కల్పించాలి.ప్రతి పోలీస్ అధికారి ప్రజల భద్రత పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో కార్డియాక్ ఫెయిల్యూర్ బాధిత మహిళకు ఎన్టీఆర్ వైద్య మిత్ర కింద వైద్యం.



కందనవోలు ధర్మవరం, ధర్మవరం పట్టణానికి చెందిన దేవరకొండ భాగ్యలక్ష్మి అనే మహిళ రెండు సంవత్సరాల క్రితం కార్డియాక్ ఫెయిల్యూర్‌కు గురయ్యారు. ఇటీవల ఆమె ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో ఈ నెల 9వ తేదీన అనంతపురంలోని సవేరా హాస్పిటల్‌లో ఆమెను అత్యవసరంగా అడ్మిట్ చేశారు.అయితే కార్డియాక్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన చికిత్సలు ఎన్టీఆర్ వైద్య మిత్ర పథకం కింద అందించడం కుదరదని ఆసుపత్రి సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి తెలియజేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి, మానవతా దృక్పథంతో ప్రత్యేక చొరవ తీసుకుని కార్డియాక్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన వైద్య చికిత్సలను ఎన్టీఆర్ వైద్య మిత్ర పథకం కిందనే అందించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు సవేరా హాస్పిటల్ వైద్యులు వెంటనే చికిత్సలు ప్రారంభించగా, విజయవంతంగా వైద్యం అందించి ప్రస్తుతం దేవరకొండ భాగ్యలక్ష్మి డిశ్చార్జ్ అయ్యారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, “అర్ధరాత్రి సమయంలో మేము ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి విసుగు లేకుండా స్పందించి, ఎన్టీఆర్ వైద్య మిత్ర అప్రూవల్ అందించి మా కుటుంబ సభ్యురాలికి ప్రాణదానం చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్ మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. మీలాంటి ప్రజాప్రతినిధుల సేవలు మన రాష్ట్రానికి మాత్రమే కాదు దేశానికి కూడా అత్యంత అవసరం” అని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తూ, అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ వైద్య పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# వేదికపై రోడ్డు కోసం విన్నపం సభ ముగిసేలోగా మంజూరు

**- నిమిషాల్లో పని పూర్తి చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**- అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి కానిస్టేబుల్ గా ఎంపికైన లాకే బాబూరావు తన గ్రామానికి రోడ్డు సౌకర్యం కోరారు.**

**- రోడ్డు బాధ్యతను ఉప ముఖ్యమంత్రివర్యులకు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు**

**- నిమిషాల్లో 2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు - రూ. 2 కోట్లు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్**

కందనవోలు గుంటూరుకానిస్టేబుల్ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమం వేదికగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విన్నపం విన్న నిమిషాల వ్యవధిలో రహదారి మంజూరు చేశారు. కానిస్టేబుల్ గా నియమితుడైన గిరిజన యువకుడు లాకే బాబూరావు తన సక్సెస్ స్టోరీ వివరించే క్రమంలో తన గ్రామానికి రోడ్డు వేయించమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.



బాబూరావు కోరిక మేరకు అతని గ్రామానికి రోడ్డు వేసే బాధ్యతను వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రివర్యులకు అప్పగించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం, దేవరపల్లి పంచాయతీ పరిధిలోని తెనుములబండ గ్రామానికి చెందిన బాబూరావు చెప్పిన వివరాల మేరకు పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణంరోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించి, అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో ఆఘమేఘాలపై కదిలిన యంత్రాంగం తెనుములబండ నుంచి ఎలుగురాతిబండ వరకు 2 కిలోమీటర్ల మేర రూ. 2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికిఅంచనాలుసిద్ధంచేసి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ పరిపాలన అనుమతులు ఇచ్చారు. వేదిక మీద రోడ్డు గురించి విజ్ఞప్తులు చేయగా సభ ముగిసేలోగా రోడ్డు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా





కందనవోలు న్యూస్ కర్నూలు :- విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ‘విజిబుల్ పోలీసింగ్’ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు, మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాను, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# కోల్‌కతా మెస్సీ ఘటన..

## క్రీడల మంత్రి రాజీనామా

కోల్‌కతా: అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ భారత పర్యటనలో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం నేపథ్యంలో ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు బిశ్వాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి పంపించినట్లు పేర్కొన్నారు.

# సంపాదకీయం

## జెన్ జెడ్ యుద్ధ భేరీ.. ఇప్పటికే 9 దేశాలు ఖతం

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ ట్రెండ్ మార్మోగుతోంది. 1995 నుంచి 2012 మధ్య జన్మించిన పిల్లలనే జనరేషన్ జెడ్ అని పిలుస్తుంటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ విప్లవం, అధునాతన స్మార్ట్ ఫోన్ లు, ఇంటర్నెట్, ఏఐ యుగంలో వీళ్లు జన్మించారు. ఈ తరంలో జన్మించినవారు అంతకుముందు తరాలవారి వ్యవహారశైలికి భిన్నంగా ఉంటున్నారు. తమపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని జెన్ జెడ్ అసలు అంగీకరించడం లేదుబల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. జెన్–జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. బల్గేరియా ప్రభుత్వం 2026 ముసాయిదా బడ్జెట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఈ బడ్జెట్‌ని రూపొందించారని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. యువత ఆందోళనలు విరమిచలేదు. ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం చేపట్టాలని నిర్ణయించింది. అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రాకముందే.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు.ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందే.. నిరసనకారుల గళాన్ని గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది. బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతిని కప్పిపుచ్చేందుకు రూపొందించిందని యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైందిప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయమని ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎన్నికలు అనివార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 2020లో బొయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎన్నికలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎన్నికయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. జెన్ జెడ్ ఆందోళనలు బంగ్లాదేశ్ లోనూ చెలరేగాయి. అక్కడ కూడా ప్రభుత్వం కుప్పకూలింది. తాజాగా యువత చేతిలో నేపాల్ బలైంది. ఇప్పుడు పెరూ దేశం కూడా జెన్ జెడ్ ఆందోళనల ధాటికి అట్టుడుకిపోతుంది. ఈ సంవత్సరంలో మొత్తం 8 దేశాల్లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది. ఇండోనేషియాలో మొదలుపెట్టి ఇప్పుడు పెరూ వరకు వచ్చింది. సెప్టెంబర్ 27 న పెరూ రాజధాని లిమాలో వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి ఆ దేశ అధ్యక్షుడు దినా బోలువార్టే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. లాఠీఛార్జీ చేశారు. అయితే పోలీసులపై నిరసనకారులు రాళు రువ్వారు. పెన్షన్ సిస్టమ్ లో పలు మార్పులు చేసినందుకు ఈ ఆందోళనలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో ఇండోనేషియాలో ఆ తర్వాత నెథర్లాండ్స్ లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్... కార్పొరేషన్ చైర్మన్ శివ శ్రీనివాసరావుమర్యాదపూర్వకంగా కలిసి మహానంది జనసేన పార్టీ సీనియర్ నాయకులు మా రెడ్డి రామయ్య...........





కందనవోలు నంద్యాల...మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్గా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె) ని మహానంది జనసేన పార్టీ నాయకులు మా రెడ్డి రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోల్ల మంజునాథ్‌పాల్గొని శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఆయన బాధ్యతలు చేపట్టడం రాష్ట్రానికి, ముఖ్యంగా పోలీస్ శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహానంది జనసేన పార్టీ సీనియర్ నాయకులు మా రెడ్డి రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పోలీస్ శాఖకు అవసరమైన గృహ వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో కళ్యాణం శివ శ్రీనివాసరావు కీలక పాత్ర పోషిస్తారని వ్యక్తం చేశారు. చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె) మాట్లాడుతూ, తనపై ఉంచిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పోలీస్ సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. జనసేన పార్టీ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు




కందనవోలు తిరుపతి"జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21-12-2025 నుండి 23-12-2025 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం లక్ష్యాన్ని సాధించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. ముఖ్యంగా పరిశ్రమల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని హై రిస్క్ జనాభాను గుర్తించి, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని 26 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు 58 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలు 2,59,843 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లాలో 1868 పోలియో బూతులు, 84 మొబైల్ బూతులు, 59 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అలాగే జిల్లాలో గుర్తించిన 155 హై రిస్క్ సైట్లలో ఐదేళ్లలోపు పిల్లలు 2029 మంది ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు తమ వంతు సహకారం అందించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తి, డీఎల్ఏసీటీఓ డాక్టర్ శైలజ ,ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభు ,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శాంతకుమారి, జిల్లా ప్రోగ్రాం అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## పట్టణ ఎస్ హెచ్ జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువత కొరకు జాబ్ -మేళాల నిర్వహణ.

**ఈ నెల 20వ తేదీన కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ నందు జాబ్ మేళా ఈ జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...**

కందనవోలు వై ఎస్ ఆర్ కడపనిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు...మంగళవారం జిల్లా సచివాలయంలోని జిల్లా పాలనాధికారి ఛాంబర్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) వారి ఆధ్వర్యంలో ఈ నెల 20 న కడప గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించనున్న పట్టణ ఎస్ హెచ్ జీ కుటుంబాల లోని నిరుద్యోగ యువత కొరకు జాబ్ -మేళాల నిర్వహణ నకు సంబంధించి న గోడ పత్రికలను జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి విడుదల చేశారు.× ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...× .రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించిన ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త (రాఈబాఇ) లక్ష్యానికి అనుగుణంగా మెప్మా సంస్థ ఎస్ హెచ్ జీ సభ్యులు మరియు కుటుంబ సభ్యులకు వారికున్న ఆసక్తి అనుభవం నైపుణ్యం ఆధారంగా ఋణ ఆధారిత స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు.దీని కొరకు జాబ్– మేళాల నిర్వహణ లో విశిష్ట అనుభవం ఉన్న "నిపుణ– హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ" తో మెప్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుని జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగ అవకాశాలను సంఘ సభ్యుల కుటుంబాల లోని నిరుద్యోగ యువతీ యువకులకు కల్పించ బడుతుందని తెలిపారు..× .ఈ జాబ్–మేళాలో పేరొందినటువంటి "ఫ్యూచర్ ఎ సొల్యూషన్స్,ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్,హెటిరో లబ్స్, ఏర్ డీల్ కాపిటల్, మెడ్ ప్లస్ హెల్త్ సర్వీసెస్, ఫ్యూచర్ ప్రాపర్టీ గ్రూప్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లుషన్,తల్స్ వర్క్ టెక్నాలజీస్,ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,ఆక్సీస్ ఎన్ఐఐటి,మనిపాల్,జస్ట్ డైల్,పేటియం,హెచ్ఎడిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంఆర్ఎఫ్,ప్రీమియర్ హెల్త్ కేర్,భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్" మొదలగు కంపెనీ లు పాల్గొని వారి కంపెనీ లలో ఎస్ హెచ్ జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువతీయువకులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించబడతాయనన్నారు. ఈ నెల 20వ తేదీన కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ నందు ఉ.10గంటలకు జాబ్ మేళా ప్రారంభించ బడుతుందని తెలిపారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... జాబ్ -మేళా లో పాల్గొనదలచిన ఎస్ హెచ్ జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువతీ యువకులు వారి వివరాలను మెప్మా వెబ్–సైట్ లో ప్రత్యేకంగా డిజైన్ చేసిన వెబ్–పేజి ష్టబిబిజూబ:// తీసీఎవశ్రీజీ.ఎవజూఎజీజీజూ.ఇనీఎ/. వివరాలను నింపి ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగిందనన్నారు. అర్హతలు: × 18 నుండి 35 సంవత్సరముల వయసు× పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, బిటెక్, యంటెక్, డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్హతలు× పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే అర్హులు.వై.యస్.ఆర్.కడప జిల్లా 08 మునిసిపాలిటీల పరిధిలోని స్వయం సహాయక సంఘలలో పై అర్హత కలిగిన సంఘ సభ్యులు, కుటుంబ సభ్యుల నిరుద్యోగులు ఈ జాబ్ మేళా కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఎవరైనా ముందుగా రిజిస్టర్ చేసుకోవచ్చు లేదా డైరెక్ట్ గా జాబ్ మేళా నిర్వహించే రోజు కూడా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మొత్తం 15 కంపెనీలు ప్రత్యక్షంగా జాబ్–మేళాలో పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని తెలిపారు.

## ఇన్నోవేషన్, సంస్కృతి సంగమంగా లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ తొలి కంపెనీ డే






కందనవోలు హైదరాబాద్ లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ (ఎల్ టి సి) తన తొలి కంపెనీ డేను హైదరాబాద్‌లోని అన్వయ కన్వెన్షన్స్‌లో విజయవంతంగా నిర్వహించింది. సంస్థ ప్రయాణం, ఉద్యోగులు, అలాగే ఇన్నోవేషన్, ఐక్యత, లక్ష్యసాధనపై ఆధారపడిన బలమైన సంస్కృతిని ఘనంగా జరుపుకునేందుకు ఈ అంతర్గత కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. టెక్నాలజీ ప్రదర్శనలు, నాయకత్వ ప్రసంగాలు, ఉద్యోగుల ప్రతిభకు గుర్తింపు, సాంస్కృతిక కార్యక్రమాలు కలిసిన ఒక సంపూర్ణ అనుభవంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ రోజంతా జరిగిన కార్యక్రమాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ప్రాజెక్ట్ షోకేస్ . ఎల్ టి సిలో జరుగుతున్న అత్యాధునిక సాంకేతిక అభివృద్ధి, ఇన్నోవేటివ్ సొల్యూషన్స్‌ను ఇది స్పష్టంగా చూపించింది. ప్రతిభావంతమైన బృందాలు తమ అత్యంత ప్రభావవంతమైన ఆవిష్కరణలను మూడు నిమిషాల సంక్షిప్త ప్రజెంటేషన్ రూపంలో ప్రదర్శించగా, వీటిని ప్రతిష్ఠాత్మక అంతర్గత జ్యూరీ మూల్యాంకనం చేసింది. ఈ ప్రదర్శన ప్రపంచస్థాయి టెక్నాలజీ సామర్థ్యాలను నిర్మించాలన్న ఎల్ టి సి నిబద్ధతను చాటిచెప్పింది. ఉద్యోగులు ప్రదర్శించిన ఉత్సాహభరిత సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్య ప్రదర్శనలు, అలాగేల్ టి సిలోనే ఉన్న బ్యాండ్ అందించిన ప్రత్యేక సంగీత ప్రదర్శనలతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా మారింది. కార్యాలయ పనితో పాటు సృజనాత్మకతను, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే వాతావరణాన్ని ల్ టి సి ఎలా పెంపొందిస్తున్నదీ ఇవి స్పష్టంగా చూపించాయి. ఈ సందర్భంగా ల్ టి సి నాయకత్వ బృందం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఉద్యోగి కేంద్రిత కార్యక్రమాలు, కమ్యూనిటీ ప్రోగ్రామ్స్, సస్టెయినబిలిటీ చర్యలు, అలాగే సంస్థ భవిష్యత్ దృక్పథంపై కీలక సమాచారాన్ని పంచుకుంది. టెక్నాలజీ నైపుణ్యాలతో పాటు సామాజిక బాధ్యత, అభ్యాసం, ఉద్యోగుల సంక్షేమంపై ఎల్ టి సి చూపిస్తున్న నిబద్ధతను ఈ ప్రసంగాలు హైలైట్ చేశాయి. కార్యక్రమం చివర్లో నిర్వహించిన అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ వేడుకలో ఏడాది పొడవునా అసాధారణ అంకితభావం, ఇన్నోవేషన్, సహకారాన్ని ప్రదర్శించిన వ్యక్తులు, బృందాలకు పురస్కారాలు అందజేశారు. ఇవి ఎల్ టి సి విలువలు, సంస్కృతి, అలాగే ప్రేరణాత్మక పని వాతావరణాన్ని నిర్మించాలన్న లక్ష్యాన్ని మరింత బలపరిచాయి. ఈ సందర్భంగా లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ సీఈఓ ఊ మేనేజింగ్ డైరెక్టర్ శిరీషా వోరుగంటి మాట్లాడుతూ, "మా తొలి కంపెనీ డే లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్‌ను నిర్వచించే ప్రతిభ, ఆత్మస్థైర్యానికి అద్దం పడుతుంది. ఇది మన సమిష్టి విజయాలను జరుపుకునే రోజు, అలాగే మా ఇన్నోవేషన్ ప్రయాణాన్ని ముందుకు నడిపిస్తున్న అసాధారణ వ్యక్తులు, బృందాలను గుర్తించే రోజు. ప్రాజెక్ట్ షోకేస్‌లో కనిపించిన సృజనాత్మకత, అన్ని కార్యక్రమాల్లో కనిపించిన సహకార భావన, మా సంస్కృతి మా గొప్ప బలమని నిరూపిస్తున్నాయి. మేము ప్రపంచస్థాయి టెక్నాలజీనే కాకుండా, ప్రతి వ్యక్తి విలువైనవాడిగా భావించే, భవిష్యత్తును మలిచే శక్తి ఉన్న సమగ్ర కార్యాలయ వాతావరణాన్ని కూడా నిర్మిస్తున్నాం" అని అన్నారు. వేడుకలకు మరింత ఉత్సాహాన్ని జోడిస్తూ, ఎల్ టి సి యొక్క సీఎస్ఆర్ భాగస్వామ్య ఎన్జీఓల ద్వారా వచ్చిన చిన్నారులు అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చారు. ఇది వారి ప్రతిభను చాటడంతో పాటు, విద్యా మరియు సాధికారత కార్యక్రమాల ద్వారా వెనుకబడిన పిల్లలకు అవకాశాలు కల్పించేందుకు ఎల్ టి సి చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ప్రతీకగా నిలిచింది. లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ గురించి×లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ (?ఎ?ల్ టి సి) అనేది యూకేలో అతిపెద్ద డిజిటల్ బ్యాంక్ అయిన లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్‌కు చెందిన భారత్‌లోని టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ హబ్. హైదరాబాద్‌లో ఉన్న ఈ కేంద్రం, ?ఏ?ఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. 4050కిపైగా ఉద్యోగులతో, ?ఎ?ల్ టి సి ఇంజినీరింగ్ ఎక్సలెన్స్‌ను అందిస్తూ, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తూ, సమగ్ర వృద్ధిని సాధిస్తోంది. భారత్‌లో ఆర్థిక సేవలను అందించకపోయినా, లాయిడ్స్ గ్లోబల్ టెక్ వ్యూహంలో ఇది ఒక కీలక భాగంగా కొనసాగుతోంది.

# రోజూ కొన్ని ఉడికించిన వేరుశెనగలు తినండి చాలు..



వేరుశెనగలు మన రోజువారీ ఆహారంలో ఓ భాగం. ఏదో ఓ రకంగా దాన్ని వంటల్లో వాడుతుంటాం. వేరుశెనగ పొడి లేదా చట్నీ లేనిదే అల్పాహారాన్ని ఊహించలేం కూడా. ఇడ్లీలు, దోసెలు వంటి టిఫిన్ ఐటమ్స్ లల్లో ఇవి తప్పనిసరి. అలాగే- అనేక రకాల కూరల వంటకాల్లో వేరుశెనగ పొడిని వాడుతుంటాం. అవి వాడటం వల్ల కూరల టేస్ట్ ఒక్కసారిగా పెరుగుతుంది. పైగా గ్రౌండ్ నట్స్ రుచికి రుచి, హెల్త్ కు హెల్త్ కూడా. వేరుశెనగలను ఉడికించి తినడం రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉడికించిన వేరుశెనగలు అవసరమైన విటమిన్లు, ఖనిజాలకు నిలయం. పోషకాలు సమృద్ధిగా ఉండే ఈ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఉడికించిన వేరుశెనగలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు చూద్దాం. ఉడికించిన వేరుశెనగల్లో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, వివిధ విటమిన్లు, ఖనిజాలు వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు సంపూర్ణ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు కీలక పాత్ర పోషిస్తాయి. వేరుశెనగలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికం. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులను మితంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. వేరుశెనగల్లో రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, ఆక్సీకరణ ఒత్తిడిని, శరీర మంటను తగ్గించడంలో సహాయపడతాయి. వేరుశెనగల్లో క్యాలరీలు అధికంగా ఉన్నప్పటికీ, వాటిలోని ప్రొటీన్, ఫైబర్ ఆకలిని నియంత్రించి, సంతృప్తినిస్తాయి. సమతుల్య ఆహారంలో చేర్చుకోవడం ద్వారా కడుపు నిండిన భావన కలిగి బరువు నియంత్రణకు తోడ్పడతాయి. వేరుశెనగల్లోని పీచుపదార్థం షుగర్ కంటెంట్ ను నెమ్మదింపజేసి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడుతుంది. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా ప్రమాదంలో ఉన్నవారికి ప్రయోజనకరం. మెదడు ఆరోగ్యానికి అవసరమైన ఫోలేట్, నియాసిన్ వంటి పోషకాలు వేరుశెనగల్లో అధికంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థకూ ఇవి ఎంతగానో మేలు చేస్తాయి. ఉడికించిన వేరుశెనగలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, క్యాలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి మితంగా తీసుకోవడం ముఖ్యం. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ముందు వైద్య సలహా తీసుకోవాలి. ఉడికించిన వేరుశెనగలలోని డైటరీ ఫైబర్ క్రమబద్ధమైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దీనికి ప్రీబయోటిక్ లక్షణాలు కూడా ఉంటాయి. మంచి జీర్ణక్రియను కోరుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక.

# ప్రతీ రోజు ఇవి రెండు నోట్లో వేసుకోండి- షుగరు, బీపీ పరార్..!!



వంటకాలకు ప్రత్యేకమైన సుగంధాన్ని ఇచ్చే యాలకులు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. సుగంధ ద్రవ్యాల రాణిగా యాలకులను పిలుస్తారు గొప్ప సువాసన, రుచికి ప్రసిద్ధి చెందిన యాలకులను తీపి వంటకాల్లోనే కాదు అన్ని రకాల వంటకాలకు వాడతారు. సువాసన గల మసాలా దినుసుగా కూడా యాలకులకు పేరుంది. యాలకులకు మూలికా లక్షణాలను, ఔషధ గుణాలను అందిస్తాయి. యాలకుల పొడి షుగరుతో పాటుగా హైబీపీని నియంత్రించే లక్షణాలు కలిగి ఉంటుంది. అజీర్ణ సమస్యల కు పరిష్కారంగా నిపుణులు చెబుతున్నారు. యాలకులలోని ముఖ్యమైన నూనె మెంథాన్ అసిడిటీ, అపానవాయువు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మంచి జీర్ణక్రియను అందిస్తుంది. అలాగే కడుపులో మంటగా ఉండటాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అంది స్తాయి. తాజా శ్వాసకు యాలకుల గింజలు నమలడం మంచిది. నోటి ఆరోగ్యాన్నిపెంచుతుంది. యాలకులలో ఉండే ఫైబర్ మీ జీర్ణవ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కడుపు సమస్యలను నివారిస్తుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, యాలకులు తినడం వల్ల మీకు ఉపశమనం లభిస్తుంది. యాలకులలో పొటాషియం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో, యాలకుల నీరు తీసుకోవడం వల్ల మీ రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచదు. గుండె సంబంధిత అన్ని వ్యాధుల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది. డిన్నర్ కాస్త హెవీగా చేసినప్పుడు కూడా యాలకులు తినడం చాలా మంచిది. పొట్టలోని కండరాలను ఇవి రిలాక్స్ చేయడంతో పాటు గ్యాస్ ఫామ్ అవ్వకుండా చూస్తాయి. రెగ్యులర్ గా వీటిని తీసుకోవడం వల్ల సరైన విధంగా శరీరానికి పోషకాలు అందుతాయి. ఆరోగ్యాన్ని అందించే గట్ మైక్రోబయోమ్ ని పెంచుతాయి. పొట్టలో ఎలాంటి సమస్య లేకుండా హాయిగా నిద్ర పడుతుంది. రాత్రి పూట యాలకులు తినడం వల్ల స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గిపోతాయి. ముఖ్యంగా హార్ట్ రేట్ కంట్రోల్ లో ఉంటుంది. బాడీని పూర్తిగా రీసెట్ చేయడంలో తోడ్పడతాయి.

# "కాకరకాయ పచ్చడి" ఇలా చేస్తే ఎవరైనా తినాల్సిందే..!



కాకరకాయ అంటే చాలామందికి ఎక్కువగా ఇష్టం ఉండదు. అలాంటి వారి కోసమే నచ్చేలా చేయాలి అనుకునే వారికి కాకరకాయ పచ్చడి మంచి ఆప్షన్. సరైన పద్ధతిలో చేస్తే ఇది అద్భుతమైన రుచి, మీల్‌కీ రెండింతలు పులుపు-కారం-రుచుల జోడింపు అనిపిస్తుంది. ముఖ్యంగా ఈ నిల్వ పచ్చడి (స్టోర్ పికిల్) నెలల తరబడి పాడవకుండా ఉంటుంది. వేడి అన్నం, పరాటా, దోసె, ఇడ్లితో కూడా మిక్స్ చేస్తే రుచిలో మునిగిపోతారు. కాకరకాయ పచ్చడిలో చేదు తగ్గించే టిప్స్.. కాకరకాయలోని చేదు రుచి తగ్గించే కొన్ని ముఖ్యమైన పద్ధతులు ఉన్నాయి. వీటిని పాటిస్తే మీ పచ్చడి చేదు లేకుండా, సంపూర్ణంగా రుచికరంగా ఉంటుంది. కాకరకాయ ముక్కలపై ఉప్పు రాసి 20-30 నిమిషాలు ఉంచితే, చేదు నీరు బయటకు వస్తుంది. తర్వాత ఆ నీటిని పూర్తిగా పిండి పారేయాలి. ఉప్పు రాసిన తర్వాత గాలికి లేదా సూర్యానికి 30 నిమిషాల-1 గంట వరకు ఆరబెట్టితే, చేదు పూర్తిగా తగ్గి, పచ్చడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. అలానే కాకరకాయ ముక్కలను హై ఫ్లేమ్‌లో వేయిస్తే చేదు రుచి లేకుండా కరకరలాడే టెక్స్చర్ వస్తుంది. ఈ రుచికరమైన కాకరకాయ పచ్చడి తయారీని విధానం మీకోసం ప్రత్యేకంగా.. ఇలా చేస్తే ఒక్క ముద్ద కూడా అన్నం వదలరు" కాకరకాయ పచ్చడికి కావలసిన పదార్థాలు.. కాకరకాయలు - అర కిలో చింతపండు - 80 గ్రాములు బెల్లం - 1 టీ స్పూన్ మెంతులు -½ టీ స్పూన్ ఆవాలు - 1 టేబుల్ స్పూన్ జీలకర్ర - 1 టీ స్పూన్ నువ్వుల నూనె - 2 కప్పులు దంచిన వెల్లుల్లి - 30 రెబ్బలు ఆవాలు - 1 టీ స్పూన్ జీలకర్ర - 1 టీ స్పూన్ ఇంగువ -¼ టీ స్పూన్ ఎండు మిరపకాయలు - 3 కరివేపాకు - కొద్దిగా ఉప్పు - అర కప్పు కారం - 1 కప్పు పసుపు - 1 టీ స్పూన్ తయారీ విధానం.. కాకరకాయలను శుభ్రంగా కడిగి నీరు ఆరనివ్వాలి. చివరలు తీసి లావుగా ముక్కలు కోయాలి. తర్వాత ఉప్పు రాసి 20-30 నిమిషాలు ఉంచాలి. చింతపండును నీళ్లలో వేసి స్టవ్‌పై ఉడికించాలి. మెత్తగా అయ్యాక బెల్లం జోడించి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. తర్వాత మిక్సీలో వేసి సాఫ్ట్ పేస్ట్‌లా గ్రైండ్ చేయాలి. ఇక పాన్‌లో మెంతులు స్వల్పంగా రంగు మారేవరకు వేయించాలి. ఆవాలు, జీలకర్ర వేసి నిమిషం పాటు వేయించాలి. చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. ఇప్పుడు కడాయిలో నువ్వుల నూనె వేడి చేయాలి. నూనె బాగా వేడి అయితేనే కాకరకాయ వేయాలి. హై ఫ్లేమ్‌లో స్వల్పంగా బ్రౌన్ అయ్యే వరకు వేయించాలి. వేయించిన ముక్కలను పక్కన పెట్టాలి. అదే నూనెలో దంచిన వెల్లుల్లి (10 రెబ్బలు) వేయాలి. ఆవాలు, జీలకర్ర, ఇంగువ, ఎండు మిరపకాయలు, కరివేపాకు వేసి దోరగా వేయాలి. చివరగా చింతపండు గుజ్జు వేసి 2-3 నిమిషాలు వేయించి చల్లారనివ్వాలి. అనంతరం ఒక పెద్ద గిన్నెలో మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు వేసి కలపాలి. వేయించిన కాకరకాయ ముక్కలను అందులో వేసి కలియబెట్టాలి. మిగిలిన వెల్లుల్లి రెబ్బలు వేస్తే రుచి రెండు రెట్లు పెరుగుతుంది. చల్లారిన తాళింపును జోడించి పచ్చడిని బాగా కలపాలి. ఇప్పుడు మీకు పచ్చడి సిద్ధంగా ఉంటుంది. ఎంతకాలం నిల్వ ఉంటుంది? ఈ కాకరకాయ పచ్చడి తయారైన రోజు నుంచే తినవచ్చు, కానీ రెండు రోజుల తర్వాత అసలు రుచి బయటపడుతుంది. గాలి రాని కంటైనర్‌లో ఉంచితే 3-4 నెలలు పాడవకుండా ఉంటుంది. తప్పనిసరిగా నువ్వుల నూనెనే వాడాలి. వేయించేటప్పుడు హై ఫ్లేమ్ వాడితే కాకరకాయ చిరిగిపోదు. చింతపండు గుజ్జు పూర్తిగా చల్లారిన తర్వాతే కలపాలి. పచ్చడిని ఫ్రిజ్‌లో పెడితే 6 నెలలు వరకు నిల్వ ఉంటుంది.

# రెస్టారెంట్ స్టైల్? క్రిస్పీ ఆలూ ఫ్రై.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!



ఆలూను ఫ్రై చేసుకున్నా.. టమాటాతో చేసినా.. కుర్మా చేసినా టేస్టీగానే ఉంటుంది. ఆలూ కర్రీ అన్నంతోపాటు చపాతీల్లోనూ అద్భుతంగా ఉంటుంది. అయితే రెస్టారెంట్ స్టైల్ లో క్రిస్పీగా ఆలూ ఫ్రైను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఆలూ ఫ్రై చేయడానికి గల పదార్థాలు చూస్తే.. బంగాళా దుంపలు మూడు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్టు తగినంత, కారం టీ స్పూన్, మిరియాల పొడి, గరం మసాలా పొడి, ఉప్పు సరిపడా, నూనె తగినంత, నిమ్మరసం తగినంత, కరివేపాకు తీసుకోవాలి. క్రిస్పీ ఆలూ ఫ్రై ఎలా తయారు చేయాలంటే.. ముందుగా బంగాళ దుంపలను మీడియం సైజులో కట్ చేసుకుని ఓ గిన్నెలోకి తీసుకుని ఉప్పు వేసి ఉడికించుకోవాలి. ఆలూ ముక్కలు మరీ మెత్తగా కాకుండా సగానికిపైగా ఉడికే విధంగా చూసుకోవాలి. వాటిని ఓ బౌల్ లోకి తీసుకోవాలి. అందులోనే కారం, ధనియాల పొడి, మసాలా పొడి, మిరియాల పొడి వేసుకోవాలి. అలాగే రుచికి సరిపడా ఉప్పు, అల్లం పేస్టు యాడ్ చేసుకోవాలి. అందులోనే నిమ్మరసం కొద్దిగా వేసుకుని అరగంటపాటు మేరినేట్ చేసుకోవాలి. ' ఆ మిశ్రమంలోనే కోటింగ్ కోసం కొద్దిగా బియ్యం పిండి, అలాగే కార్న్ ఫ్లోర్ ను కలుపుకోవాలి. అందులోనే రెండు స్పూన్ ల మైదా లేదా శనగ పిండిని వేసుకోవాలి. అలా ఆ మిశ్రమాన్ని కొద్దిసేపు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని గిన్నె పెట్టుకుని దాంటో తగినంత నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత అందులో మ్యారినేట్ చేసుకున్న ఆలూ ముక్కలను ఒక్కొక్కటిగా వేసి ఫ్రై చేసుకోవాలి. అలా ఫ్రై చేసుకొనేటప్పుడు అందులోనే నాలుగైదు పచ్చిమిర్చి ముక్కలు, కొంచెం కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. అంతే వాటిని ఓ బౌల్ లోకి తీసుకుని దానిపై కొంచెం చాట్ మసాలా వేస్తే సరి.. సూపర్ టేస్టీగా ఉండే క్రిస్పీ ఆలూ ఫ్రై రెడీ అయినట్లే..

# ఉసిరికాయ నిల్వ పచ్చడి.. ఇలా చేసి తింటే వింటర్ లో ఇమ్యూనిటీ బూస్ట్!

చలికాలంలో మనకు ఉసిరికాయలు చాలా ఎక్కువ దొరుకుతాయి. ఈ సీజన్లో దొరికే ఉసిరికాయలతో పచ్చడి పెట్టుకుని ఆ పచ్చడిని తింటే ఈ సీజన్లో వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. అయితే ఉసిరికాయ నిలవ పచ్చడిని ఏ విధంగా పెట్టుకోవాలి. ఎలా పెట్టుకుంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. రుచికరంగా ఉంటుంది అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. ఉసిరికాయ నిలువ పచ్చడి పెట్టుకోవడానికి కావలసిన పదార్థాలు ఉసిరికాయలు- ఒక కేజీ పల్లీ నూనె లేదా ఆవనూనె- 250 మిల్లీగ్రాములు మెంతి, జీలకర్ర, ఆవ పొడి- రెండు టేబుల్ స్పూన్లు కారం- 150 గ్రాములు ఉప్పు- 150 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు- 15 ఆవాలు, జీలకర్ర- ఒక స్పూన్ ఉసిరికాయ పచ్చడి తయారీ విధానం ఉసిరికాయ పచ్చడి తయారు చేసుకోవడానికి ముందుగా ఉసిరికాయలను శుభ్రంగా కడుక్కొని తుడిచి ఆరబెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనె పోసి ఆ నూనెలో ఉసిరికాయలను వేసి నిదానంగా మగ్గేలా వేపుకోవాలి. వీటిని పక్కన పెట్టుకొని, మరొక పాన్లో రెండు స్పూన్ల మెంతులు, రెండు స్పూన్ల జీలకర్ర, రెండు స్పూన్ల ఆవాలు వేసుకుని వాటిని కూడా చిన్న సెగ మీద వేయించుకోవాలి.ఆ తర్వాత స్టవ్ వెలిగించి బాణలిలో ఉన్న నూనెలో మళ్లీ కొద్దిగా ఆవాలు, జీలకర్ర, కచ్చాపచ్చాగా దంచుకున్న వెల్లుల్లిని వేసి అందులో పొడి చేసుకున్న జీలకర్ర, మెంతులు, ఆవల పొడిని వేసుకుని, అందులోనే పేర్కొన్న కొలతల మేరకు కారాన్ని, ఉప్పును యాడ్ చేయాలి. బాగా కలుపుకోవాలి. ఆపై స్టవ్ ఆఫ్ చేసి ఉసిరికాయ ముక్కలను కూడా అందులో కలుపుకోవాలి. నిమ్మకాయ రసంతో ఉసిరికాయ పచ్చడికి కొత్త రుచి పచ్చడి పులుపు దనం కోసం, నిల్వ ఉండడం కోసం మూడు పెద్ద నిమ్మకాయల రసాన్ని అందులో వేస్తే ఉసిరికాయ పచ్చడి రెడీ అవుతుంది. ఈ పచ్చడి ఫ్రిజ్లో నిల్వ చేసుకుంటే ఎన్ని రోజులైనా రంగు మారకుండా పాడవకుండా ఉంటుంది. ఈ సీజన్లో ఉసిరికాయ పచ్చడి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరిగి ఆరోగ్యం మెరుగుపడుతుంది.



# గోంగూర దోసకాయ పచ్చడి ఎప్పుడైనా ట్రై చేశారా..?

సాధారణంగా మనం గోంగూరతో పచ్చడి, మాంసం కూరలు ఎక్కువగా చేస్తుంటాం. కానీ దోసకాయను కలిపి తయారుచేసే ఈ వెరైటీ పచ్చడి మాత్రం చాలా మందికి కొత్తే. పుల్లగా, కాస్త ఘాటుగా, కమ్మగా ఉండే ఈ పచ్చడి పెద్దలకే కాదు పిల్లలకు కూడా బాగా నచ్చుతుంది. ముఖ్యంగా భోజనంలో కాస్త స్పెషల్‌గా ఏదైనా కావాలనిపించినప్పుడు ఇది బెస్ట్ ఆప్షన్. కొన్ని వంటకాలు ఒక్కసారి రుచి చూసిన వెంటనే మన ఇంటి రెగ్యులర్ మెనూలో చోటు సంపాదించుకుంటాయి. అలాంటి ప్రత్యేకత కలిగిన పచ్చడే ఈ గోంగూర దోసకాయ పచ్చడి. వేడి వేడి అన్నంతో కలిపి తింటే నోరూరించే రుచి, చపాతీ, రోటీలతో కలిపితే మరో స్థాయి అనుభూతి ఇస్తుంది. గోంగూర పుల్లదనం, దోసకాయ తాజాదనం కలిసి ఈ పచ్చడికి ప్రత్యేకమైన టేస్ట్‌ను అందిస్తాయి. ఈ నోరూరించే గోంగూర దోసకాయ పచ్చడి తయారీ విధానం మీకోసం ప్రత్యేకంగా.. కావలసిన పదార్థాలు.. గోంగూర ఆకులు - ఒక పెద్ద కప్పు దోసకాయ - ఒకటి (చిన్న సైజు) ఉల్లిపాయ - ఒకటి పచ్చిమిర్చి - ఆరు చింతపండు - కొద్దిగా ఎండుమిర్చి - ఎనిమిది ఉప్పు - రుచికి సరిపడా నూనె - నాలుగు టేబుల్?స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - ఐదు ఆవాలు - అర చెంచా జీలకర్ర - అర చెంచా మెంతులు - అర స్పూన్ ఇంగువ - చిటికెడు తయారీ విధానం.. ఈ ప్రత్యేకమైన గోంగూర దోసకాయ పచ్చడిని తయారుచేయడానికి, ముందుగా ఒక పెద్ద కప్పు గోంగూర ఆకులను కాడల నుండి తుంపి, వాటిని శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చిన్న సైజు దోసకాయకు పీలర్ లేదా చాకుతో తొక్క తీసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అలాగే, ఉల్లిపాయను సన్నగా తరిగి సిద్ధం చేసుకోవాలి.



## ఎఫ్ ఎల్ ఎన్ మరియు 100రోజుల ప్రణాళిక పరిశీలన : డీఈఓ





కందనవోలు కర్నూలుజిల్లా పరిధి లోని ఎంపీపీపీస్ ఓర్వకల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖా ధికారి ఎల్ సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎంపీపీయస్ ఓర్వకల్ పాఠశాల లో అమలౌతున్న ఎఫ్ ఎల్ ఎన్ పరీక్షలను పరిశీలించి సూచనలు చేశారు. మండల పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నమడకల విద్యార్థులతో మాట్లాడి 100రోజుల ప్రణాళిక అమలు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ స్లిప్ టెస్ట్ -2 పరీక్ష ను పరిశీలించి సూచనలు చేశారు. అంతేకాకుండా ఓర్వకల్ ఎంఆర్ సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈయనతో పాటు జిల్లా ఉపవిద్యాధికారి శ్రీధర్ బాబు, ఓర్వకల్ మండల విద్యాధికారి ఓంకార్ యాదవ్ వున్నారు.

# పకడ్బందీగా 100 రోజుల కార్యాచరణ

**ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి**

**ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి**

**పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



కందనవోలు ఎన్టీఆర్ జిల్లా జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈ నెల ఆరో తేదీన ప్రారంభమైన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈవోలు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 187 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులపై ప్రగతి ఆధారంగా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. కౌన్సెలింగ్‌తో పాటు మోటివేషన్ తరగతులు కూడా నిర్వహించాలన్నారు. జీవితంలో కెరీర్‌తో పాటు ఉన్నతంగా ఎదగడంలో చదువు ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రత్యేక తరగతులతో చేయిపట్టి నడిపించాలన్నారు. ప్రతిరోజు స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలని.. వీటిని విశ్లేషించి ఎక్కడ వెనుకబడి ఉన్నారో పరిశీలించి, ఆయా అంశాల్లో మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైజింగ్ స్టార్స్.. షైనింగ్ స్టార్స్‌గా ఎదిగేలా చూడాలన్నారు. జిల్లా అకడమిక్ ఫోరం, మండల అకడమిక్ ఫోరం నిరంతర పర్యవేక్షణతో విద్యార్థులు ప్రగతి దిశగా పయనించి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చేయూతనందించాలన్నారు. ఇంటరాక్టివ్ సెషన్స్ కూడా నిర్వహించి.. ప్రగతి సాధనకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు కృషిచేయాలన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారి ఉంటారని.. ఈ ప్రత్యేక అధికారి ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించి, దిశానిర్దేశం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే ఉద్దేశంతో అవసరమైన అన్ని వనరులను అందుబాటులో ఉంచుతోందని.. వీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్రశిక్ష అధికారి ఎం.రజనీ కుమారి, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ డీసీవో ఎ.మురళీకృష్ణ, ఎంఈవోలు తదితరులు హాజరయ్యారు.

# రీ సర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి :జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్




కందనవోలు కర్నూలుజిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని , అదే విధంగా భూములకు సంబంధించిన మ్యుటేషన్ దరఖాస్తులను పెండింగ్ ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీ సర్వే, మ్యుటేషన్ తదితర అంశాల పై జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలతో, తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్ మొదటి దశలో జిల్లాలో ఎంపికైన 25 గ్రామాల్లో క్లరికల్ సవరణలను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవధి లోపు పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు.రెండవ దశలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన 24 గ్రామాల్లో మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేసి, ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మ్యుటేషన్‌లో పెండింగ్ లేకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.మూడవ దశలో ప్రారంభమైన 32 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియలో భాగంగా జీ.టి (గ్రౌండ్ ట్రూతింగ్) పూర్తిచేయడం తదితర ప్రక్రియలను ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపల పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు.రీ?సర్వే, మ్యుటేషన్ ప్రక్రియల పురోగతిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, తరచుగా తనిఖీలు నిర్వహించి నివేదికలను అందజేయాలని జేసీ ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియ ప్రజల భూమి హక్కులకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, ఫలితాలు సాధించాలని సూచించారు.. ఎక్కడైనా నిర్లక్ష్యం, ఆలస్యం లేదా తప్పిదాలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇందన వనరుల పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత





కందనవోలు గుంటూరు, ఇందన వనరుల పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జాతీయ ఇందన వనరుల పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని మంగళవారం కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి ప్రారంభించారు. ఇందన పరిరక్షణ , పొదుపు చిట్కాల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, ఇందన వనరులను పొదుపు పాటిస్తామని, వృధాను అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందన వనరుల పొదుపు పాటించటం వలన భవిష్యత్తు తరాలకు ఇందన భద్రత భరోసా కల్పించటం సాధ్యం అవుతుందన్నారు. విద్యుత్ ను పొదుపుగా వినియోగించటం ద్వారా విద్యుత్ ఉత్పత్తి వలన వచ్చే కార్బన ఉద్గారకాలను తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ఇందన వనరుల ఉత్పత్తిని తగ్గించటం వలన వీటికి వినియోగించే బొగ్గు, గ్యాస్, క్రూడ్ అయిల్ వంటి శిలాజ ఇందనాలు, సహజ వనరులను కాపాడుకోవచ్చని వివరించారు. జాతీయ ఇందన వనరుల వారోత్సవాలు ప్రతి సంవత్సరం డిసెంబరు 14వ తేది నుంచి 20 వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. వారోత్సవాలలో విద్యుత్ వంటి ఇందన వనరులను వృధా చేయకుండా పొదుపుగా వినియోగించటం పై ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, విధ్యార్థులకు, యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. కార్యాలయాలతో పాటు, ఇంటిలోను అవసరం లేనప్పుడు తప్పనిసరిగా లైట్లు, ఫ్యాన్లు ఆపివేయాలన్నారు. విద్యుత్ తక్కువుగా వినియోగించే స్టార్ రేటింగ్ ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను, ఇతర ఉపకరణాలను మాత్రమే వినియోగించాలన్నారు. సోలార్ వంటి పునరాత్పక ఇందన వనరుల వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యతతో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు రూఫ్ టాప్ సోలార్ పథకం ద్వారా రాయితీలు అందిస్తున్నారని చెప్పారు. విద్యుత్ పొదుపు చేయటంలోను ,వృధాను అరికట్టడంలో ఇతరులకు ఆదర్శంగా ఉండేలా ప్రజల్లో మార్పు రావాలని ఆకాక్షించారు. ఎనర్జీ ఎఫిషియన్స్ లో దేశంలోనే రాష్ట్రం అవార్డు సాధించందని, ఇదే స్ఫూర్తిని కోనసాగించాలన్నారు. ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, సీపీడీసీఎల్ ఎస్ఈ చల్లా రమేష్, సీఆర్డఏ సర్కిల్ ఎస్ఈ ఎం శ్రీనివాసరావు, ఈఈ కే సత్యనారాయణ, డీఈలు శ్రీనివాసబాబు, నాగేశ్వరరావు, జె హరిబాబు , సూర్యప్రకాష్, ఎస్ఏఓ రామిరెడ్డి, ఏడీఈలు బి రాజమోహనరావు, ఎన్ గురవయ్య, ముస్తాక్ అహ్మద్, జి సురేష్ బాబు, రమేష్, కే సాంబశివరావు, సీపీడీసీఎల్, సీఆర్డీఏ సర్కిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2026 – జనవరి 10, 11 తేదీలలో ఘనంగా నిర్వహించనున్న పక్షుల పండగ

**ఫ్లెమింగో ఫెస్టివల్ ? 2026 ను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలి**






కందనవోలు తిరుపతిఫ్లెమింగో ఫెస్టివల్ ? 2026 ను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కల్లెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ లో ని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు ఫ్లెమింగో ఫెస్టివల్?2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఫ్లేమింగో పక్షుల వలస నేపథ్యంలో, 2026 జనవరి మాసంలో 10 మరియు 11 తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహించబోయే ఫ్లేమింగో ఫెస్టివల్‌ను మరింత శాస్త్రబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. ఫ్లేమింగో ఫెస్టివల్‌కు సంబంధించిన మైక్రో ప్లాన్ సిద్ధం చేయడం, తేదీలు ఖరారు చేయడం, కార్యక్రమాలు, పర్యాటక సదుపాయాలు, వేదికల ప్రణాళిక, పులికాట్ ? నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరక్కం ఐలాండ్ , ఉబ్బలమడుగు, పెరియపాల్యం తదితర ప్రాంతాలల్లో ఏర్పాట్లు చేయుటపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్రంలోని ముఖ్య పర్యాటక ఉత్సవంగా నిలబెట్టే విధంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, అన్ని శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. అలాగే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీటికి సంబంధించి పోస్టర్ , లోగో, పబ్లిసిటీ, బ్యానర్లు, డిజిటల్ బోర్డు ద్వారా విస్తృత ప్రచారం చేసేందుకు ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్?2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారి ఎం. జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసీ ఈఈ సుబ్రమణ్యం, పర్యాటక శాఖ సిబ్బంది, ఈవెంట్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జియోడెటిక్ అసెట్ రిజిస్టర్, రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ ల ఆవిష్కరణ

**కలెక్టరేట్లో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

కందనవోలు ఎన్టీఆర్ జిల్లాకచ్చితమైన పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ ఎంతగానో దోహదపడుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జియోడెటిక్ అసెట్ రిజిస్టర్, రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లను సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడాతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ లో గ్రేట్ ట్రిగ్నోమెట్రికల్ సర్వే స్టేషన్స్ (జి టి ఎస్), గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ (జి సి పి), స్టాండర్డ్ బెంచ్ మార్క్స్ (ఎస్ బి ఎం), గ్రావిటీ రిఫరెన్స్ స్టేషన్స్, మ్యాగ్నెటిక్ రిపీట్ స్టేషన్స్, టైడల్ అబ్జర్వేటరీస్ వంటి ఆరు అసెట్స్ ఉన్నాయని చెప్పారు. వీటి ద్వారా సర్వే, మ్యాపుల రూపకల్పన మెరుగ్గా చేయవచ్చని చెప్పారు.స్టాండర్డ్ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చని అన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమని అన్నారు.రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లో రాష్ట్రంలోని జియోడెటిక్ అసెట్ ల సమాచారం ఉందన్నారు. సర్వే, మ్యాపుల రూపకల్పన విషయంలో సర్వే ఆఫ్ ఇండియాకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడా మాట్లాడుతూ.... రాష్ట్రంలో స్వామిత్వ, నక్ష, అమృత్, ఏపీ రీ సర్వే వంటి కీలకమైన ప్రాజెక్టులలో సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మొదటిసారిగా తెలుగులో రూపొందించిన రాష్ట్ర పటాన్ని (మ్యాప్ ను)ఈ సందర్భంగా కలెక్టర్ కు అందజేశారు.



# రహదారుల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం... ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

తుగ్గలి కందనవోలు న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు అమలు చేయడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యామ్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున బెంగళూరు?మంత్రాలయం ప్రధాన రహదారికు సంబంధించి గుత్తి ఎర్రగుడి నుండి జొన్నగిరి వరకు 5 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు జి.ఎర్రగుడి గ్రామంలో ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ భూమి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధితో పాటుగా సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని గల రోడ్ల సమస్యలన్నిటిని కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ పద్మనాభ రెడ్డి, డిఈఈ శివరుద్ర కుమార్,ఏఈ సునీల్ కుమార్,ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి,తిమ్మయ్య చౌదరి,మాజీ సర్పంచ్ బీసీ వెంకట స్వామి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్,మిద్దె వెంకటేష్ యాదవ్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,శ్రీనివాసులు గౌడు, మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి,సోమశేఖర్ గౌడ్,జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం.



తిరుపతి డిశంబర్ 16 కందనవోలుతిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు రేణిగుంట విమానాశ్రయంలో ఎస్పి సుబ్బారాయుడు తో కలసి. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఘనంగా స్వాగతం పలికారు. వీరితో పాటుశ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ తదితరులు రాష్ట్ర గవర్నర్ స్వాగతం పలికన వారిలో వున్నారు

## పుంగనూరులో బాల్య వివాహాల నివారణపై విద్యార్థినిలకు అవగాహన





కందనవోలు, పుంగనూరు:-పుంగనూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బాల్య వివాహ ముక్త భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని లకు బాల్య వివాహాల కారణాలు, వాటి వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లోని వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ చందు రాణి మాట్లాడుతూ, బాల్య వివాహాల నుంచి బాలికలు ఎలా రక్షణ పొందాలో వివరించారు. అలాగే పోక్సో చట్టం గురించి తెలియజేస్తూ, బాల్యవయసులో జరిగే నేరాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు. అదేవిధంగా జిల్లా పిల్లల రక్షణ యూనిట్ ప్రొటెక్షన్ అధికారి రాధా రాణి మాట్లాడుతూ, టీనేజ్ దశలో పిల్లలు ఆకర్షణలకు లోనై తమ భవిష్యత్తును దెబ్బతీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థినిలు క్రమశిక్షణతో మెలగాలని, బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా పోలీసులు శ్రీలక్ష్మి, మనోమిత్ర వైష్ణవి, కళాశాల అధ్యాపకులు రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి శరవణ కుమార్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్‌జీ సేవలు చిరస్మరణీయం మాజీ ఏబీవీపీ నాయకులు విజయ శంకర్

కందనవోలు ,పుంగనూరు:-పుంగనూరు పట్టణానికి చెందిన మాజీ ఏబీవీపీ సీనియర్ నాయకుడు విజయ శంకర్ మదనపల్లిలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణమైన ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి మదనపల్లి హెలిపాడ్ వద్ద ఆయన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విజయ శంకర్ ముఖ్యమంత్రి గారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. భారతదేశ అభివృద్ధి, జాతీయ ఐక్యత కోసం అటల్ బిహారి వాజ్పేయి చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. అటల్‌జీ అందించిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని విజయ శంకర్ అన్నారు. అటల్ బిహారి వాజ్పేయి జీవితం దేశానికి ఆదర్శమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని విజయ శంకర్ ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో వేగవంతంగా క్లెయిమ్ ల పరిష్కారం

### జిల్లాలో పోలింగ్ స్టేషన్ ల 203 అదనపు పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జిల్లాలో 15,75,899 మంది ఓటర్లు ఉన్నారు ఈ తేదీ నాటికిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్







కందనవోలు,చిత్తూరు:-జిల్లాలో 15,75,899 మంది ఓటర్లు ఉన్నారు ఈ తేదీ నాటికి ఉన్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండితొలగించిపారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించవచ్చన్నారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికసహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 70% మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి 15,75,899 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు,18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. అంతకుమునుపుజిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్ లను తనిఖీ చేశారు. ఇఒటూ, మరియు ఎఖయబ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, బీఎస్పీ పార్టీ సురేంద్ర, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి ఉదయ్ కుమార్, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సహజ ఇంధన వనరులు పొదుపుగా వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





కందనవోలు,చిత్తూరు:-సహజ ఇంధన వనరులు పొదుపుగావి నియోగించుకోవాలిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు .మంగళవారం ఉదయం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోపట్టణంలోని కట్టమంచి వివేకానంద విగ్రహం నుండి విద్యుత్ ఆదాపై అవగాహన ర్యాలీని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తేఎన్నోప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇందనం పొదుపులో మంచి ఫలితాలు సాధించుచున్నదని తెలిపారు. జిల్లాలో 200 మెగా కిలో వాట్స్ ద్వారా పీఎం సూర్యమర పథకం ద్వారా నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు. అందరం కలిసి పనిచేస్తే విద్యుత్ పొదుపు వలన 5000 మెగా వాట్స్ పొదుపు చేసుకోవచ్చని తెలిపారు, ప్రభుత్వ భవనాలలో పీఎం సూర్యమర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఆదాయం చేసుకోవచ్చని తెలిపారువిద్యుత్ పొదువు లక్ష్యంగా కృషి - చేయాలని, భావితరాల దృష్ట్యా విద్యుత్తును ఆదా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పొదువుపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, “ వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోలార్ ఇ రూఫ్ టాప్స్ ను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని ప్రజలను కోరారు. పీఎం సూర్యమర్ స్టాల్స్ ద్వారా సోలార్ విద్యుత్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సోలార్ రూఫ్ టాప్స్ పై సబ్సిడీ ఇవ్వడం జరుగు తుందన్నారు. విద్యుత్ పొదువు పై ప్రజలకు అవగాహన కొరకు విద్యుత్ సంరక్షణ - భవిష్యత్ రక్షణ, విద్యుత్ పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం. విద్యుత్ పొదుపు రేపటి మదుపు, ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే రెండు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్టి, విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు, సౌర విద్యుత్ వాడుదాం- ప్రకృతిని కాపాడుదాం, సౌర విద్యుత్ వాడుదాం కాలుష్యాన్ని నియంత్రిద్దాం, సౌర విద్యుత్ వాడుదాం- విద్యుత్ చార్జీలను నియంత్రిద్దాం, ఇంటింటా విద్యుత్ పొదుపు ఊరూరా వెలుగు, సేవ్ పవర్ సేవ్ నేషనల్ అనే నినాదాలతో ర్యాలీ గాంధీ సర్కిల్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి. అయ్యుబ్ ఖాన్, డైరెక్టర్, ఎస్పీడీసీఎల్ ఎస్ .సి ఇస్మాయిల్ అహ్మద్, విద్యుత్ అధికారులు ముని చంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిఆర్‌ల జారీ వేగవంతం

### పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్





కందనవోలు కర్నూలునగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉస్మానియా కళాశాల, వడ్డేగేరి ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు సంబంధించిన కొలతలను కమిషనర్ పరిశీలించారు. నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారుల విస్తరణ పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ఇందుకు టిడిఆర్ బాండ్ల మంజూరులో పారదర్శకత, వేగం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రహదారి విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు నగరవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఆస్తి యజమానులకు టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా అన్ని నిబంధనలను పాటిస్తూ పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు నగర అభివృద్ధికి కీలకమని, ఇతర శాఖలతో సమన్వయంతో పని చేసి టిడిఆర్ బాండ్ల జారీని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు వేమన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి



పీలేరు కందనవోలు డిసెంబర్ 16 పీలేరు కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలని పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీసీ పురుషోత్తం రెడ్డి, ఆర్ చంద్రశేఖర్, లు మంగళవారం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పీలేరు కోర్టులో పనిచేస్తున్న చాలామంది న్యాయవాదులకు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికోసం ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సి.వి.రెడ్డి, యువ న్యాయవాది టి ఎల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వేరుశెనగ పంపిణిలో అవినీతిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు




పీలేరు కందనవోలు డిసెంబర్ 16 పీలేరు మండల రైతు సేవ కేంద్రాలలో ప్రభుత్వం ఎస్సీ/ఎస్టీ రైతులకు ఇచ్చిన ఉచిత వేరుశనగ పంపిణిలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన వేరుశెనగ పంపిణిలో జరిగిన అవినీతిపై ఎలాంటి విచారణ జరగనందున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ కు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ దళిత బహుజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ కలిసి వినతి పత్రం ఇచ్చారు స్పందించిన కలెక్టర్ దీనిపై తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు అన్నారు

## ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పుంగనూరులో శుభ్రతా చర్యలు

పుంగనూరు,కందనవోలు:-విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు సూచనలు మేరకు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాపన్న స్కూల్ ముందర కాలవలో పేరుకుపోయిన పూడికను తొలగించారు. ప్రజలకు అంటు రోగాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలుగా మున్సిపాలిటీ సిబ్బంది శ్రమించి కాలవ శుభ్రపరిచారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తీసుకున్న చర్యలకు 24వ వార్డు ప్రజలు విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు మైనార్టీ నాయకుడు అఫ్రోజ్‌తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460